

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే

- లోకేష్ రాకతో ఆ ప్రాంతమంతా జనసంద్రంలా మారింది



**కావలి, నవంబర్ 6, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బాబు గురువారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ స్వర్గీయ మాలేపాటి సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు దగదర్తికి వెళుతున్న సందర్భం గా గురువారం కావలి సమీపంలోని ముసునూరు టోల్ ప్లాజా వద్ద కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. లోకేష్ బాబు రాక సందర్భంగా ఆ ప్రాంతమంతా టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలతో జన సముద్రంలా మారింది.నారా లోకేష్ బాబుకు క్రేన్ ల సాయంతో భారీ గజమాలను వేసి దుశాల వాళ్ళతో,పూల మాలలతో,పూల జల్లులతో ఘనంగా ఆహ్వానం కలిపారు.లోకేష్ బాబు కాన్వాయ్ రాగానే ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ని లోకేష్ బాబు కాన్వాయ్ ఎక్కించుకొని ప్రజలకు అభివాదం చేస్తూ లోకేష్ బాబు ముందుకు సాగారు.లోకేష్ బాబు రాకతో ముసునూరు టోల్ ప్లాజా వద్ద తెలుగు తమ్ముళ్ళు,మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, హర్షధ్వానాలతో, నినాదాలతో, ఆ ప్రాంతమంతా హోరెత్తించారు.ముసునూరు టోల్ ప్లాజా ప్రాంగణం మొత్తం పసుపు మయమై పండుగ వాతావరణాన్ని తలపించింది.లోకేష్ బాబు జై,చంద్రన్న జై అనే నినాదాలతో ఆకాశమే హద్దుగా మార్మోగింది.కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి స్వయంగా ఆత్మీయంగా స్వాగతం పలికి కార్యక్రమాన్ని ముందుండి నడిపించాడు. అనంతరం మంత్రి లోకేష్ కాన్వాయ్ దగదర్తి వైపుకు సాగింది. మంత్రి నారా లోకేష్ బాబు రాక సందర్భంగా టోల్ ప్లాజా వద్ద నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ తదితర టిడిపి ముఖ్య నేతలు కూడా ఆయనకు ఘన స్వాగతం పలికారు. వీరందరి ని ఎమ్మెల్యే దగ్గుబాటి ఆత్మీయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చే నేడు కలెక్టరేట్‌లో లిఫ్ట్ ప్రారంభం




**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 6, ప్రభాతవార్త** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ డిఆర్ఓ మొత్తం అధికార యంత్రాంగం మొత్తం ఒకటో అంతస్తులో ఉండడంతో మెట్లు ఎక్కి పోయే పరిస్థితి, లేకుండా కార్యాలయంలో లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం ఉ 10 గంటలకు కలెక్టర్ కార్యాల యంలోని లిఫ్ట్ ప్రారంభోత్సవం, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభం అవుతుందని డిఆర్ఓఎన్ విజయ్ కుమార్ తెలిపారు.

## మరో తిరుమలగా కొండ బిట్రగుంట: ఎమ్మెల్యే



**బిట్రగుంట నవంబర్ 6 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంట మరో తిరుమలగా విలసిల్లాలని కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆకాంక్షించారు. గురువారం అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి కొండ బిట్రగుంట బిలకూట క్షేత్రంలో జరుగుతున్న మహా ప్రాకారం నిర్మాణం,కోనేరు అభివృద్ధి పనులు పరిశీలించారు.ఆలయ అభివృద్ధి ప్రణాళికలను ఇంజనీర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు.ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల్లో భరోసా కల్పించాలి

- రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా



**కోవూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. కోవూరు పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిఘా మరింత పెంచాలన్నారు. క్రిమినల్ చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రతి ఆదివారం తప్పనిసరిగా రౌడీ షీటర్లకు, పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవడంతో పాటు వారు చెప్పే సమస్యలను ఓపికగా ఆలకించి వారిలో ధైర్యం నింపాలన్నారు. వారిని మన కుటుంబంలో సభ్యునిగా భావించి అక్కున చేర్చుకున్నప్పుడే వారిలో స్వాంతన కలుగుతుందన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీటిపై అవసరమైన ప్రాంతాల్లో అవగాహన కల్పించేలా సంబంధిత స్టేషన్ అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను మరింత ముమ్మరం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల్లో ప్రమాదాల శాతాన్ని తగ్గించేలా దృష్టి పెట్టాలన్నారు. ఆయా ప్రాంతాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేసి వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరా ఏర్పాటు చేసిన రూమును పరిశీలించి సీసీ కెమెరాల టీవీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ వి. సుధాకర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ శుక్లకు అభినందనలు

- నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 6, ప్రభాతవార్త** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్‌హెచ్ఆర్, ఎస్‌జెసి, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ స్టేట్ చైర్మన్ కే. రాఘవేంద్ర సాయికుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను తమ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లాలో గడిచిన మొంథా తుఫాన్ సమయంలో ప్రజలకి అందుబాటులో ఉంటూ చాలా చాకచక్యంగా రిజర్వేషన్ ఉండేటట్లు ,ప్రతిభ చూపిన కలెక్టర్‌కు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్, అభినందనలు తెలియజేశారు కలెక్టర్‌కు శాలువా కప్పి పూల బుక్కెను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ చైర్మన్, కలిమేలి పవన్ కుమార్ స్టేట్ వైస్ చైర్మన్, పిపిబే స్టేట్ ఉమెన్స్ వింగ్, మాతంగి మస్తాన్ డిస్టిక్ వైస్ చైర్మన్, కే. మున్నా చిత్తూరు వైస్ చైర్మన్, కలుతూరి సునీత, డిస్టిక్ ఉమెన్స్ వింగ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల జ్ఞాపకార్థ వేడుక

- హెచ్ఓడిలకు కలెక్టర్ ఆదేశాలు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 6, ప్రభాతవార్త** 150 సంవత్సరాల వందేమాతరం జ్ఞాపకార్థం వేడుక ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్ని శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. వందేమాతరం గీతం రూపుదిద్దుకొని 150 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పాఠశాలల్లో పబ్లిక్ ప్లేసులలో వందేమాతరం గీతం ఆలపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, డాక్టర్లు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు, దుకాణాదారులు తదితరులు అందరూ పాల్గొనేలా చూడాలన్నారు.

## ప్రజలకు విపిఆర్ నేత్ర ఉత్తమ సేవలు



**నెల్లూరు, నవంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** ప్రజలకు కంటి పరీక్షలు చేసే విషయంలో విపిఆర్ నేత్ర ఉత్తమ సేవలు అందిస్తోంది. కంటి అద్దాలు తీసుకుని వారి చూపును మెరుగుపరుస్తోంది. గురువారం తిమ్మారెడ్డి పాలెం పంచాయతీలో విపిఆర్ నేత్ర బస్సు ను ఏర్పాటు చేయగా 238 మంది పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 181 మందికి సిబ్బంది కంటి అద్దాలు అక్కడికక్కడే అందజేశారు. సాయంత్రం అయినా కూడా విపిఆర్ నేత్ర సేవలు కొనసాగుతుండటం విశేషం. విపిఆర్ నేత్ర బస్సును శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొండారెడ్డిపాలెం పంచాయతీలోని రామాలయం సమీపంలో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. కావున పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 6, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 14478 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.679 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 12650, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.645 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# నాడు, నేడు ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీ

- దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు నివాళులర్పించిన మంత్రి లోకేష్
- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి
- మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ







**దగదర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త :** నాడు, నేడు ఎప్పుడు కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడు ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అంతే కాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి కార్పొరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్న వారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. పిల్లలను పార్టీ చదివించింది. వారు డెలాయిట్‌లో, యాక్సెంచర్ కంపెనీల్లో పని చేసే పరిస్థితి.

### క్రమశిక్షణ, పట్టుదలకు మారు పేరు మాలేపాటి సుబ్బానాయుడు

సుబ్బానాయుడు అన్న ఈ రోజు మన మధ్య లేరు. మనం ఆయన్ను కోల్పోయాం. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చాను. సుబ్బానాయుడు నాకు దగ్గరగా ఉండేవారు. ఆయనతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుకునే వాళ్లం. మొన్న కేబినెట్ మీటింగ్‌లో ఉన్నప్పుడు సుబ్బానాయుడు అన్నకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించాను. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పాను. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం. అది చూసి భానుని కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం. రాష్ట్రంలో నియోజకవర్గంలో బలమైన నాయకుడిని కోల్పోయాం. మండల పార్టీ అధ్యక్షుడిగా, ఆర్టీ ఉపాధ్యక్షుడిగా, ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పార్టీకి, ప్రజలకు అనేక సేవలు అందించారు. 2019 నుంచి 2024 వరకు ఆనాటి పాలకుపై పెద్ద ఎత్తున పోరాటం చేశారు. అందులో నన్ను కూడా భాగస్వామిగా చేశారు. దారి విషయంలో ఆనాడు టీడీపీ కార్యకర్త కరుణాకర్ కుటుంబాన్ని వైసీపీ నేతలు వేదింపులకు గురి చేసినప్పుడు ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆనాడు సుబ్బానాయుడు నాయకత్వంలో మేమందరం ఆ కుటుంబానికి అండగా నిలిచాం. ఎవరి దగ్గర భూమి పత్రాలు తాకట్టు పెట్టించారో దానిని సుబ్బానాయుడు సొంత నిధులతో విడిపించారు. తర్వాత చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా పెద్ద ఎత్తున జయప్రదం చేసేందుకు ఒక ఇన్‌చార్జిగా ఆయన చాలా కష్టపడ్డారు. నేను యువగళం పాదయాత్రలో నియోజకవర్గానికి వచ్చినప్పుడు నాతో ఐదు రోజులు.. మూడు పూటలా నాతోనే ఉన్నారు. నియోజకవర్గ, జిల్లా సమస్యలపై మేం చర్చించాం. జిల్లాలో ఎక్కడ పాదయాత్ర చేసినా నాతో కలిసి నడిచారు. పది రోజులకు ఒక సారి వచ్చి పాదయాత్ర ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకునే వారు.

### సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకుస్తాం

ఇది మాకో పరీక్ష, కుటుంబానికో పరీక్ష. మాకు దేవుడు జయించే శక్తి ఇచ్చాడు. సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలబడటమే కాదు. కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తా. కొంత మంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. అన్నీ గమనిస్తున్నాం. దీని వెనుక ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటాం. కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కుటుంబానికి అండగా నిలబడతాం. రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌ఎడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కావలి పర్యటనకు బయలుదేరిన మంత్రి నారా లోకేష్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా స్వాగతం పలికారు.

## ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకంను సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 6, ప్రభాతవార్త:** మాజీ సైనికులు, మాజీ కోస్ట్ గార్డ్ సిబ్బంది, వారి వితంతువుల పిల్లలకు ఉన్నత వృత్తి విద్య కోసం ఆర్థిక సహాయం అందించే ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సూచించారు. గురువారం జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి.హరికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు జిల్లా కలెక్టర్, జిల్లా సైనిక్ బోర్డు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించే మాజీ సైనికుల పిల్లలకు ప్రధానమంత్రి స్కాలర్షిప్ పథకంలో భాగంగా బాలురకు నెలకు రూ. 2,500, బాలికలకు రూ.3,000 అందిస్తారన్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు వారికి అవగాహన కలిగించాలన్నారు. నవంబర్ 30 లోపు దరఖాస్తు చేసుకోవలసి ఉందన్నారు. అదే విధంగా కేంద్రీయ సైనిక్ బోర్డు, రాష్ట్రీయ సైనిక్ బోర్డుల ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్క మాజీ సైనిక కుటుంబాలకు అందే విధంగా చర్యలను తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలోని సీతారామపురానికి చెందిన జమ్మూ కాశ్మీర్ లోని లైన్ అఫ్ కంట్రోల్‌లో మరణించిన మండ్ల ప్రసాద్‌కి సంబంధించిన ఎక్స్ గ్రేషియా, వారి కుటుంబ సభ్యుల కారుణ్య నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను త్వరితగతిన అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌ను కలసిన వారిలో జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు మాజీ వింగ్ కామాండర్ వల్లూరు శ్యాం ప్రసాద్, మాజీ హవాల్దార్ కారేటి కళాధర్, కార్యదర్శి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి హరికృష్ణ, మాజీ సైనిక అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గడ్డం రత్నయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## పబ్లిక్ హెల్త్ సిబ్బందితో వారాంతపు సమీక్ష సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 4,ప్రభాతవార్త :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పబ్లిక్ హెల్త్ సిబ్బందితో వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా మొంథా తుఫాను సమయంలో విశేషంగా కృషి చేసి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా సేవలు అందించిన శానిటేషన్ విభాగం సిబ్బంది పనితీరును కమిషనర్ ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సైక్లోన్ మొంథా ఫైటర్ అవార్డును నెల్లూరు నగరపాలక సంస్థ తరఫున కమిషనర్ అందుకోవడం అత్యంత గర్వకారణమని అధికారులు సిబ్బంది కమిషనర్ ను ఘనంగా సన్మానించారు.శానిటరీ మేస్త్రీలు, సెక్రటరీలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు వారి వారికి సంబంధించిన ప్రాంతాల నందు ఉన్న కమర్షియల్ కు సంబంధించి ఇప్పటి వరకు గుర్తించని ట్రేడ్ లైసెన్సులు గుర్తించి వారి చేత డబ్బులు జమ చేయించి వాటిని ఆన్లైన్లో పొందుపరచవలసిందిగా ఆదేశించారు. వారి పరిధిలోని ట్రేడ్ లైసెన్సులకు సంబంధించిన వివరములను ఫార్మేట్ రూపంలో పొందుపరిచి వలసినదిగా ఆదేశించారు. డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్లను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించారు. మున్సిపల్ సర్వీసెస్ నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని, ట్రేడ్ లైసెన్సులు చెల్లించని బకాయి దారులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి వారు డిసెంబర్ 13వ తేదీన జరగబోవు నేషనల్ లోక్ అదాలత్ కు హాజరయ్యేలాగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. డ్రైన్ కాలువలలో తొలగించిన మట్టిని 24 గంటలలోపు ఎప్పటికప్పుడు తొలగించాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్యశాఖ అధికారి కనకాద్రి, వెటర్నరీ డాక్టరు మదన్మోహన్, అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీసర్ జిజియాబాయి, టీ.పి.ఆర్.ఓ వాసు బాబు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస లక్ష దీపోత్సవం

- గణపతి పూజ, గోపూజతో ప్రారంభమైన లక్ష దీపోత్సవం
- ప్రత్యేక ఆకర్షణగా శ్రీ పండరనాథ స్వామివార్ల ఆలయ నమూన, శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగం
- వీఆర్‌సీ ప్రాంగణంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాట్లు
- భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని వసతుల కల్పన



**నెల్లూరు, నవంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవం వైభవంగా ప్రారంభమైంది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వీఆర్‌సీ మైదానంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం గురువారం ఉదయం శివ నామస్మరణల మధ్య గణపతి పూజతో ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై గణపతి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగం, పండరనాథ స్వామివార్ల నమూన ఆలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూగత 9 ఏళ్లుగా కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని వివరించారు. ఈ మూడు రోజులు దీపాలు వెలిగించి భగవంతుడి ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం, ఆకాశ దీపం, లక్ష దీపోత్సవ కార్యక్రమం, మహా శివునికి విశేష భస్మాభిషేకం, విశేష హారతులు ఉంటాయని వివరించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6,7,8వ తేదీల్లో అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవంలో ప్రతి సంవత్సరం విష్ణువు, శివుడికి సంబంధించి ఒక్కొక్క ఆలయ నమూనాలను ఏర్పాటు చేస్తున్నామని, శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగం శ్రీ పండరనాథ స్వామివార్ల ఆలయ నమూనాలతో పాటు భారీ శివపార్వతుల విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్తీక మాసంలో వ్రతాలు, నోములతో పాటు దీపారాధనకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రజలందరికి విష్ణువు, శివుడి ఆశీస్సులు అందాలన్న ఉద్దేశంతో ఈ లక్ష దీపోత్సవాన్ని ఇంత ఘనంగా చేపట్టామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులతో కలిసి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టామని, భక్తులకు నూనె, వత్తులు, సహా దీపాలు ఇక్కడే అందిస్తామని వివరించారు.

## అపురూప అద్వితీయం.. కార్తీక దీపోత్సవం

- శంఖనాదాలు, భక్తుల హరనాదాలతో ప్రతిధ్వనించిన వి ఆర్ సి మైదానం
- ఆకాశదీప ప్రజ్వలనలో వేలాదిగా పాల్గొన్న భక్త జనం
- భక్తి ప్రవృత్తులతో మహిళల కార్తీక దీపారాధన
- భక్తులను అలరించిన శంఖనాదం



**నెల్లూరు, నవంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** శ్రీ రామానంద భారతి స్వాముల వారిచే లింగోద్భవం. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న కార్తిక మాస లక్షద్వీపోత్సవ కార్యక్రమంలో ఆకాశదీప పజ్వలనతో తొలి ఘట్టం ప్రారంభమైంది. శంఖనాధాల మధ్య, భక్తుల హరిహర నామ స్మరణల మధ్య ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి దంపతులు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సమక్షంలో శ్రీ రామానంద భారతి స్వాముల వారిచే లింగోద్భవం కార్యక్రమం కన్నులపండగగా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్త జనం ఆకాశ దీపాన్ని ప్రత్యక్షంగా వీక్షి ంచి తరించారు. శ్రీ పండరీనాథ స్వామివార్ల ఆలయాన్ని ప్రారంభించిన అనంతరంశ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగానికి అభిషేకం చేశారు. అనంతరం భక్తులు వేలాదిగా ఏర్పాటు చేసిన కార్తీక దీపాలను వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, శ్రీశైలం ఆలయ పాలక మండలి ప్రత్యేక ఆహ్వాని తులు వేమిరెడ్డి కోటారెడ్డి, రూరల్ ఎమ్మెల్యే సతీమణి కోటంరెడ్డి సుజాతమ్మ, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మణ్ నాయుడు తదితరులు



## రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం

**విడవలూరు, నవంబర్ 6 ప్రభాతవార్త:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం పై రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం డివిజనల్ అభివృద్ధి అధికారిని డి. వసుమతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిజి ఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గుప్తంగా పరిశీలన చేసి ప్రజలతో గౌరవంగా నడుచుకుంటూ పరిష్కారం చేయాలని సలహాలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు ఫామ్ 1,2 రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలి అందులో ప్రజల నుండి వచ్చిన అర్జీలను నమోదు చేయాలన్నారు. వచ్చిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని వివరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె. చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణలత, ఎంపీడీవో నగేష్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం, వీఆర్వోలు పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రాణాలకు రక్షణ కల్పించరా



**వలేటివారిపాలెం, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండలంలోని అయ్యవారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లే దారి ఇరువైపులా చిల్లచెట్లతో మూసుకుపోయి ఉంది. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, విద్యార్థులు ఉన్నారు. విష సర్పాలు బెడద వలన చిన్నారుల తల్లిదండ్రుల ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత ఆయా శాఖల అధికారులు చింతించిన ప్రయోజనం ఉండ దు. ప్రాణ నష్టం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని పలువురు పేర్కొన్నారు. ఎంపీడీవో శంకరరావుతో సమస్యను ప్రస్తావించగా చిల్లచెట్లను తొలగించడానికి చర్యలను తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉలవపాడు హైవేపై రోడ్డుప్రమాదం

## బాధితులును పరామర్శించిన ఎమ్మెల్యే



**ఉలవపాడు నవంబరు 6, ప్రభాతవార్త :** ఉలవపాడు హైవేపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఉలవపాడు బైపాస్ వద్ద ప్రయాణిస్తున్న ఆటో కారుతో ఒకదానితో మరొకటి ఢీకొన్నాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురి మహిళలు గాయపడ్డారు. ఇందులో నలుగురు మహిళలకు తీవ్రగాయాలైనాయి .వీరిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మరికొంత మందిని ఉలవపాడు వైద్యశాలకి తరలించారు. వివరాల్లోకి వెళితే. మంత్రి నారా లోకేష్ గురువారం కావలి పర్యటనకు వెళ్తున్న విషయం తెలుసుకున్న అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పలువురు మహిళలు హైవేపై ఆయనను చూడడానికి ఆటోలో వెళుతున్నారు. దీంతో ఈ ప్రమాదం నెలకొంది.

**ఎమ్మెల్యే పరామర్శ:** రోడ్డు ప్రమాదానికి గురై ఒంగోలులో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. డ్రైవర్ సహా పదిమంది మహిళలు గాయపడినట్లు ఎమ్మెల్యేకి పలువురు వివరించారు. బాధితులంతా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలుగా గుర్తించారు. ఇందులో రావినూతల బేబీ ప్రసన్నకు రెండు కాళ్లు, రావినూతల లక్ష్మికి ఒక కాలు విరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, మిగిలిన వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారని అన్నారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, బాధితులు కోలుకొనేంతవరకు అండగా ఉంటామని చెప్పారు. మంత్రివర్యులు నారా లోకేష్ ప్రమాదం పైస్పందించారని, బాధితులుకు సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని చెప్పారు.

## గుడ్లూరు హైవేలో లోకేష్‌ను స్వాగతించిన ఎమ్మెల్యే



**కందుకూరు నవంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రివర్యులు నారాలోకేష్‌కి గురువారం కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండలం మోచర్ల వద్ద స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. ఆ.ప్ర. ఆగ్రోస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దివంగత మాలెపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించు నిమిత్తం ఆయన గురువారం అమరావతి నుంచి జాతీయరహదారిన రోడ్డు మార్గంలో కావలి మండలం దగదర్తికి బయలు దేరారు. మంత్రి కాన్వాయ్ కందుకూరు శివార్లలోని గుడ్లూరు మండలం మోచర్ల వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే నాగేశ్వరావుతోపాటు పలువురు టీడీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు బారీగా కాన్వాయ్ వద్దకు చేరారు. గజమాలతో స్వాగతించారు. పార్టీజెండాలు బ్యానర్లు, నినాదాలతో బారీ ప్రదర్శనగా లోకేషు కాన్వాయ్‌ను చుట్టుముట్టారు. కరచాలనంకు నానాయాతనపడ్డారు. ప్రజలు, కార్యకర్తల నుంచి మంత్రి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. ఫోటోలు దిగుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేతలు చల్లా శ్రీనివాసరావు, దామా మల్లేశ్వరావు, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం తదితరులు ఉన్నారు.

## యూనివర్సిటీలో తెలుగు భాష పరిరక్షణ సదస్సు



**వెంకటాచలం, నవంబర్ 6 ప్రభాత్ వార్త:** విక్రమ సింహపురి విశ్వవి ద్యాలయం (వీఎస్‌యూ) తెలుగు శాఖ, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్య యన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "తెలుగు భాషా పరిరక్షణ, పరిశోధన, పరివ్యాప్తి" జా తీయ సదస్సు గురు వారం విశ్వవిద్యా లయ ప్రాంగ ణంలో ఘనంగా ముగిసింది. సదస్సు ముగింపు కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తెలుగు భాష మన సంస్కృతికి, మనసుకు ప్రతిబింబం. భాష పరిరక్షణ అంటే కేవలం అక్షరాల పరిరక్షణ కాదు; ఆ భాషలోని ఆత్మను, భావాన్ని, సంస్కృతిని కాపాడటం కూడా మన బాధ్యత" అని తెలిపారు. ఆయన విద్యార్థులు, పరిశోధకులు భాషా అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాపన సందేశం అందించిన డాక్టర్ జి.వి. పూర్ణచందు, కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ "తెలుగు భాష విశాల సముద్రం వంటిది. దానిలోని విలువైన ముత్యాలను కనుగొని కొత్త తరాలకు అందించడం మనందరి బాధ్యత. భాష పరిశోధన అంటే పాత పాఠ్యాల సేకరణ మాత్రమే కాదు, వాటిని ఆధునిక సందర్భంలో పునర్మూల్యాంకనం చేయడమూ కావాలి" అని అన్నారు. ఈ సందర్భంగా సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న పలు విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని పత్రాలు సమర్పించారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ సదస్సులో భాషా పరిణామం, సాహిత్య వైవిధ్యం, భాషా సాంకేతికత, ప్రజా సంస్కృతి, భాషా బోధనలో సవాళ్ల వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సదస్సు కు సంచాలకులుగా ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ మైల త్యాగరాజు, కన్వీనర్‌గా డాక్టర్ రాజారామ్, సదస్సు కో - కన్వీనర్ డాక్టర్ తెలిదేవులపల్లి విమల, డాక్టర్ వి. వెంకటేశ్వర్లు మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.

## చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలతో మెరుగైన పారిశుధ్యం



నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 6, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ మండలంలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు ఎన్ని అవసరం ఉన్నాయో తెలియజేయాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఎంపీడీవో ఎంవీ రమణమ్మను కోరారు. ఈ మేరకు గురువారం గునుకుల కిషోర్ ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుణుకుల కిషోర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండలంలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రా లు ఎన్ని అవసరం ఉన్నాయో ప్రస్తుతం ఎన్ని పూర్తయి ఉన్నాయో ఎంపీడీవోను వివరణ కోరినట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమానికి కూటమి నాయకులు శ్రీకారం చుట్టారని అందులో భాగంగా మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. తమ నేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక నిర్ణయాలతో పంచాయతీ రాజ్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని దీంతో అభివృద్ధి దిశగా పంచాయతీలు అడుగులు వేస్తున్నాయని తెలిపారు.

## గుర్తు తెలియని రైలు క్రిందపడి వ్యక్తి మృతి



**కావలి, నవంబర్ 6, ప్రభాతవార్త:** తెట్టు కావలి రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియది రైలు నుండి జారిపడి తమిళనాడుకు చెందిన ఎం. శంకర్(29) మృతి చెందడం జరిగింది. కావలి రైల్వే పోలీసుల సమాచారం మేరకు కావలి ప్రభుత్వ పోలీస్ రైల్వే స్టేషన్ పరిధిలో తెట్టు కావలి రైల్వే స్టేషన్ల ఎగువ లైన్ లో 229/75 పోస్టుల మధ్య తమిళనాడుకు చెందిన ఎం. శంకర్ తాడేపల్లిగూడెం నుండి చెన్నై సెంట్రల్ కు వెళ్తూ మార్గ మధ్యలో గుర్తు తెలియని రైలు నుండి జారిపడి బలమైన గాయాలు కావడం వలన మృతి చెందడం జరిగిందని తెలియజేశారు. మృతుడు బులుగురంగు అరచేతుల చొక్కా మరియు బులుగు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలియజేశారు. ఈ కేసును కావలి జి.ఆర్.పి ఎస్ఐ కె. వెంకట్రావు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ ను కలిసిన జెడ్డా సాయికుమార్



**కొడవలూరు, నవంబర్ 6 ప్రభాతవార్త:** మండలంలోని యల్లయ పాలెం గ్రామానికి చెందిన కోవూరు నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు జెడ్డా సాయికుమార్ విజయవాడ తాడేపల్లి లో వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో భాగంగా వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యా దపూర్వకంగా కలవడం జరిగింది. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు సూచనలతో విద్యార్థి విభాగ రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొని అవకాశం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పీఎం స్వనిధి, ఏపీ టెట్కో ఎల్ హెచ్ పి సెల్ పై సమీక్ష



**కావలి, నవంబర్ 6, ప్రభాతవార్త:** కావలి మున్సిపాలిటీ నందు మునిసిపల్ కమీషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్స్ తో గురువారం పీఎం స్వనిధి, ఏపీ టిట్కో, ఎల్. హెచ్.పి సెల్ పై ఆ యొక్క బ్యాంకులకు కేటాయించిన టార్గెట్ లపై సమీక్ష నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా ఇండియన్ బ్యాంకు నందు పీఎం స్వనిధి సంకల్ప అభియాన్ క్యాంపులు ఆయొక్క బ్యాంకు నందు అర్హులైన వీధివిక్రయదారులను లోను ప్రాసెస్ చేయడం జరిగినది. టిడ్కో లోనుకు సంబంధించి ఈజీ హోమ్ ఫైనాన్సు ద్వారా ఏపీ టిట్కో లోనులు చేయుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కమీషనర్ ని కలవడం జరిగినది. ప్రతి నెల జరిగే రిసోర్స్ పర్సన్ల సమావేశమునకు డిపిఎంయు టిఈ ఐ.బి.అంకయ్య మరియు డి.ఆర్.పి జయశ్రీ,, రిసోర్స్ పర్సన్స్ లతో సమీక్ష సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఎం జె.భారతి అన్ని బ్యాంకు మేనేజర్లు ,మెప్మా సిబ్బంది, పట్టణ సమాఖ్య పదాదికారులు, రిసోర్స్ పర్సొన్ లు, డి.జి.లక్ష్మి లు పాల్గొనడం జరిగినది.

## అయ్యప్ప స్వామి ఆలయంలో 22వ రోజు అన్నప్రసాదాలు పంపిణీ



**రాపూరు, నవంబరు06ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా 22వ రోజైన గురువారం భక్తి శ్రద్దలతో అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, మద్యాహ్నం బిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో గణపతి హోమం, సాయంత్రం అకాశదీపం ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంభం వద్ద అకాశ దీపం పెట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయదాతలుగా డక్కిలి మండలం, దేవలపల్లి గ్రామానికి చెందిన మాదమాల కోటేశ్వర రెడ్డి, జయమ్మ, మాదమాల మనోహర్ రెడ్డి, సుప్రజ, బత్తిన సురేంద్ర రెడ్డి, సునంద దంపతులు, దినేష్ మహదేవ్ హార్‌వేర్స్ వారు వ్యవహరించారు. పలువురు అయ్యప్ప, గోవింద, శివ స్వాములు, భక్తులు తదితరులు స్వామి వారి బిక్ష స్వీకరించారు.

## బిజెపి సీనియర్ నేత అన్నం కన్నుమూత

– నరుకూరు గ్రామం అంతా శోకసంద్రం



**తోటపల్లి గూడూరు, నవంబర్ 6 ప్రభాతవార్త:** మండలంలోని నరుకూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు అన్నం శ్రీనివాసులు గౌడ్ అనారోగ్యంతో గురువారం వేకువజామున కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే గ్రామమంతా విషాదఛాయలో మునిగిపోయింది. ప్రజల పట్ల సేవా భావం, పార్టీ పట్ల కట్టుబాటుతో పనిచేసిన నేతగా ఆయన బిజెపి శ్రేణుల్లో విశేష గౌరవం పొందారు. మృతదేహానికి ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయాలు. సారా వ్యతిరేక ఉద్యమంలో ఆయన మాతో కలిసి నడిచారు. ఆయనను కోల్పోవడం వ్యక్తిగత నష్టం" అని పేర్కొన్నారు. అలాగే ఆయన సతీమణి, నరుకూరు సర్పంచ్ అన్నం శారదమ్మతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బిజెపి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కన్నీరుమన్నిరులతో చివరి నివాళులర్పించారు.

## గిరిజనులకు అండగా ఎమ్మెల్యే సోమిరెడ్డి

## ఈదూరులో బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ



**తోటపల్లి గూడూరు నవంబర్ 6 ప్రభాతవార్త:** మండలంలోని ఈదూరు గిరిజన కాలనీలో గురువారం తుఫాన్ పరిహారం కార్యక్రమం ఘనంగా జరిగింది. తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న గిరిజన కుటుంబాలకు 25 కిలోల బియ్యం, చక్కెర, కందిపప్పు, ఉల్లగడ్డలు, ఎర్రగడ్డలు, నూనె వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ యువ నాయకులు అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆదేశాలు, సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టాం. తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో ఆయన చూపిన మానవతా దృక్పథం నిజంగా ఆదర్శనీయమైంది," అని తెలిపారు.

**గిరిజనులు మాట్లాడుతూ:** తుఫాన్ సమయంలో మన కోసం ముందుకొచ్చిన శాసనసభ్యులు సోమిరెడ్డికి, అనిల్ చౌదరికి ధన్యవాదాలు. ఇలాంటి సహాయం మాకు ఎంతో ఉపయుక్తంగా ఉంది," అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘ నాయకులు రావూరు రమేష్ రెడ్డి, రావి రమణయ్య నాయుడు, తూపిలి సుదీర్ రెడ్డి. డీలర్ యంబేటి సుజన, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల సోదరుడు సునీల్ జన్మదిన వేడుకలు



**సీతారామపురం నవంబర్ 6 ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సోదరుడైన కాకర్ల సునీల్ జన్మదిన వేడుకలు సీతారామపురంలోని టిడిపి కార్యాలయంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గడిచిన ఎన్నికలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విజయంలో కాకర్ల సునీల్ కీలకపాత్ర వహించారని వెనకుండి నియోజకవర్గం అంతా క్యాడర్‌ను సమాయత్తం చేసి ఉదయగిరి నియోజకవర్గంలో కూటమి జెండా ఎగరడంలో ప్రముఖ పాత్ర పోషిం చార న్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సోమన బోయిన రాజశేఖర్, టిడిపి నాయకులు సింగల నాగేష్, పసుపులేటి వికాస్ బాబు, దేవద వెంకటేశ్వర్లు, షేక్ బాబు, అజిత్‌నాయుడు, లాకా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను

## వెలికి తీసే విదంగా బోధన ఉండాలి



**ఉదయగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి టి.వెంకటేశ్వర్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి ఎన్‌బి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ ఉపాధ్యాయుల బోధన విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను వెలికి తీసే విధంగా సులభరీతిలో ఉండాలని తెలియజేశారు. విద్యార్థుల సామర్థ్యాలు తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. తదుపరి విద్యార్థులయొక్క అసెస్మెంట్ బుక్లెట్స్‌ను పరిశీలిస్తూ 1,2 తరగతుల విద్యార్థుల అసెస్మెంట్ బుక్లెట్స్‌ను పరీక్షలు రాసేటప్పుడు ఉపాధ్యాయులు దగ్గర ఉండిజాగ్రత్తగా పూరింపచేయాలని తెలియజేశారు. విద్యార్థుల వర్క్ బుక్స్, నోట్ బుక్స్, హోం వర్క్ బుక్స్ ఎప్పటికప్పుడు కరెక్షన్ చేస్తూ వారు ఏదైనా తప్పుగా రాసి ఉంటే దాని గురించి వివరిస్తూ మరొక సారి రాయించాలని తెలియజేశారు. పాఠశాల యొక్క అన్ని రికార్డ్స్, రిజిస్టర్లను పరిశీలిస్తూ రికార్డ్స్ ఎప్పటికప్పుడు అప్డేట్‌గా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ భాషా పాల్గొన్నారు.

## కారు, ఆటో ఢీ.. త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



**ఉలవపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త** మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా మోచర్ల గ్రామం వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పార్టీ శ్రేణులు భారీగా చేరారు. దగదర్తి మండలంకు మంత్రి నారా లోకేష్ ఉలవపాడు జాతీయ రహదారి మార్గాన వెళ్తున్నాడని తెలిసి మండలంలోని పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు, నాయకులు మోచర్ల గ్రామానికి చేరుకున్నారు. మంత్రి నారా లోకేష్ ను కలిసిన తరువాత తిరుగు ప్రయాణం అయ్యారు. మండలంలోని అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళల ఆటో ఉలవపాడు జాతీయ రహదారి పక్కన ఉన్న పెట్రోల్ బంకులో ఆయిల్ కొట్టించుకొని రోడ్డు ఎక్కే క్రమంలో ఒంగోలు వైపు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు 11 మంది మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు మహిళలకు కాళ్లు విరగగా మరో 9 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులని ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ కు తరలించారు.

**క్షతగాత్రులకి ఎమ్మెల్యే ఇంటూరి పరామర్శ:** ప్రమాదం జరిగిన విషయం తెలిసిన కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు హుటాహుటీన మంత్రి నారాయణ, లోకేష్ కార్యక్రమం ముగించుకుని ఒంగోలు రిమ్స్‌కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. అక్కడున్న వైద్య సిబ్బందితో మాట్లాడి మొగైన వైద్యం అందించాలని ఎంత ఖర్చైనా తాను భరిస్తానని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు అండగా ఉంటామని మీరు ఎలాంటి అధైర్య పడొద్దు అని భరోసా ఇస్తూ వాళ్ళని ఆదుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.

## అతి వేగంతో ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన పాల వ్యాన్



**ఉలవపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త :** కావలి వెళ్తున్న పాల వ్యాను ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో పాల వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం ఉలవపాడులోని వీరేపల్లి జాతీయ రహదారి వద్ద చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు సంతమా గులూరు నుంచి కావలికి వెళ్తున్న పాల వ్యాన్ వీరేపల్లి వద్దకు వచ్చే సరికి ఆగి ఉన్న లారీని వెనుకవైపు నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పాల వ్యాన్‌లో ఇరుక్కుపోయిన మహేష్‌ను స్థానిక పోలీసులు బయటకు తీసి ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పచెప్పారు. జరిగిన ప్రమాదంపై ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## విప్పగుంట రోడ్డు నిరుపేదలకు రెడ్ క్రాస్ సహాయం



**కందుకూరు నవంబరు 6, ప్రభాతవార్త :** రెడ్‌క్రాస్ సంస్థ సేవాకార్యక్రమాలు ప్రశంసనీయమని కందుకూరు మున్సిపల్ కమీషనర్ కొర్రపాటి అనూషా అన్నారు. కందుకూరు పట్టణంలోని విప్పగుంట రోడ్డుపక్కన గల నిరుపేదలకు గురువారం కందుకూరు రెడ్‌క్రాస్ సంస్థవారు సహాయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇటీవల మొంథా తుఫాన్ వర్షాల కు నిరుపేదలు గుడిసెలు దెబ్బతిన్నాయి. దీనితో రెడ్‌క్రాస్ సంస్థ కందుకూరు సబ్ డివిజన్ స్పందించారు. ఈ నేపద్యంలో కమీషనర్ చేతుల మీదుగా వంట సామాగ్రి, టార్పాలిన్ పట్టలు, దోమతెరలు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఇందుకు కృషిచేస్తున్న చెన్నా రామాంజనేయులను ఆమె అభినందించారు. తదుపరి హరిణి వైద్యశాల డా॥తన్నీరు మల్లికార్జునరావు ఇద్దరు బదిరులకు వినికిడి యంత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ రామాంజనేయులు, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చిలకపాటి మధు, మాధవ, ఆశా వర్కర్లు కరిమున్నిషా తదితరులు పాల్గొన్నారు.

## కావలి 10వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**కావలి, నవంబర్ 6, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని 10వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుందుర్తి కామయ్య, మాజీ కౌన్సిలర్ కుందుర్తి సునీత దంపతుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టడం జరిగింది. వార్డులోని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుందుర్తి కామయ్య, సునీతలు మాట్లాడారు కావలి పట్టణంలోని 10వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. సంతకాల సేకరణ కార్యక్రమానికి వార్డు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నందున దీనికి వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు. కోటి సంతకాల పూర్తయిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా గవర్నర్ కు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. సహకరించిన వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికాస్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**అనంతసాగరం, నవంబరు6ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని వికాస్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్లో గురువారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే కార్యక్రమం విద్యార్థులు తమ అభ్యాస పురోగతిని నైపుణ్యా లను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు స్వయం గా వివరించే కార్యక్రమమని ఆయన అన్నారు. విద్యార్థులు ధైర్యసాహసాలతో తమ నైపుణ్యాలను ప్రదర్శి ంచాలన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో వికాస్ పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఖాదర్‌వలి, డైరెక్టర్లు షేక్ జిలానీ, షేక్ ఖాజావలి, కెనరాబ్యాంక్ మేనేజర్ వి.ప్రవీణ్, అసిస్టెంట్ మేనేజర్, జనవిజ్ఞానవేదిక నాయకులు వేము పెంచలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో మృతదేహం



**సంగం నవంబర్ 6 ప్రభాతవార్త :** సంగం మండలం రాంపు సమీపంలో కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో మృతదేహంతోపాటు స్కూటి లభ్యమైంది. పోలీసులకు సమాచారం అందిన వెంటనే ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని, స్కూటీని బయటకు తీశారు. స్కూటి పైన వున్న నెంబర్ ఆధా రంతో నెల్లూరుకి చెందిన ఇంకుర్తి మనోజ్ (57) గా గుర్తించారు. వెంటనే కుటుంబసభ్యులకు సమా చారం అందించారు. ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కామ్రేడ్, మన్నేపల్లికి ఘనమైన నివాళులు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 6, ప్రభాతవార్త** గురువారం స్థానిక ఎన్జీవో హోమ్ దర్గా మిట్ట నెల్లూరు నందు కామ్రేడ్ మన్నేపల్లి పెంచలరావు సంతాప కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో స్థానిక ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సంతాప సభకు రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. అనంతరం ఒక్కొక్కరుగా మన్నేపల్లి పెంచలరావు ఈ జిల్లాకి చేసిన సేవలు గురించి తన అనుభవాలు అందరితో పంచుకున్నారు ఎన్జీవన్ కోసం ఎన్నో పోరాటాలు ధర్నాలు చేసిన మల్లేపల్లి పెంచలరావు మరవ లేవని ఓ మంచి మనిషిని కోల్పోయామని అందరితో సమర్థత భావంతో పెరిగే మల్లేపల్లి మన ముందు లేకపోవడం చాలా బాధాకరమని అందరూ తీవ్ర దిబ్బంతి చెందారు అనంతరం ఆయన చిత్రపటానికి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సంతాప సభకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వరావు, రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ జగదీష్, వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వారి కుటుంబ సభ్యులు మరియు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ డిపార్ట్మెంట్ డిఎంహెచ్వో అడిషనల్, జిల్లా కార్యదర్శి బి. రామకృష్ణ, ఆంజనేయ వర్మ, పెంచలయ్య, రాజేంద్ర ప్రసాద్, విజయ్ కుమార్, నగర అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కార్యదర్శి మార్కండేయులు, మహిళ నాయకులు స్వర్ణలత, నవోదయ అన్నపూర్ణ, సుజాత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం



**ముత్తుకూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమంలా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని మండల వైసిపి కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సర్వేపల్లి నియోజకవర్గం మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ముత్తుకూరు మండల వైసిపి కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలరాజు గుంట సర్పంచి దువ్వూరు హారికా రెడ్డి నాయకత్వంలో ఇంటింటికి వెళ్ళి ప్రజల అభిప్రాయాలను సంతకం ద్వారా సేకరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైన ఐదేళ్ల కాలంలో ఒక మెడికల్ కళాశాలను తీసుకురావడం అంటే విప్లవాత్మకమైన మార్పని అలాంటిది 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేశానని చెబుతున్న చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రానికి ఇప్పటివరకు ఒక్క మెడికల్ కళాశాలను కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. 2023 ఏడాది కల్లా అయిదు మెడికల్ కళాశాలలు పూర్తి చేయాలి, అలాగే 2026కు ఏడు కళాశాలలు ప్రారంభించాలని, ఏదైతే నాడు నేడులో 43 వేల ప్రభుత్వ పాఠశాలలను షెడ్యూల్స్ వేసుకొని ఏ విధంగా అభివృద్ధి చేశారో అదే విధంగా మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి పని చేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, సుధీర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మెప్మా ఆరోగ్య రిసోర్స్ పర్సన్‌ల సమీక్ష సమావేశం



**నెల్లూరు సిటీ, నవంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా హెచ్ఆర్‌పిలతో ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా బి.లీలారాణి ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా హెచ్ఆర్‌పి జాబ్ చార్ట్ మహిళా ఆరోగ్య సమితుల బలోపేతం సఖి సురక్ష ప్రోగ్రామ్‌కి పేషెంట్‌ల మొబైల్లిష్నన్ గురించి ప్రభుత్వ వైద్య సంస్థలతో కలిసి పనిచేస్తుందన్నారు. నెలవారీ రివ్యూ మీటింగ్ మున్సిపాలిటీలలో నిర్వహణ వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి నెల్లూరు, కావలి, కందుకూరు మున్సిపాలిటీల నుండి హెచ్ఆర్‌పిలు, నెల్లూరు జిల్లా మెప్మా టిఈహెచ్ఎన్ కాంతయ్య హాజరైయ్యారు.

### పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై అవగాహన



**నెల్లూరు సిటీ, నవంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి బి. హేనసుజన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెంలోని గ్రీన్ హౌస్ ఆగ్రో ఎల్ ఎంటి కంపెనీ కంపెనీలో పోష్ యాక్ట్ 2013 (ప్రెవేన్షన్ అఫ్ సెక్సువల్ హరస్మెంట్) పని ప్రదేశాలలో మహిళల పై లైంగిక వేధింపులు నివారణ, రక్షణ చర్యలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సఖి వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్మిన్ ఎస్ కె. షహనాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో తప్పని సరిగా ఐసీసీలు అనగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలనీ అది తప్పనిసరి అని, దీని పూర్తి భాధ్యత ఆ కంపెని యాజమాన్యా నిదే అని, లేదు అంటే 50,000 రూపాయిలు ఫైన్ వుంటుందని తెలిపారు. ఈ కమిటీల ఉద్దేశ్యం మహిళలు పని ప్రదేశాల్లో భద్రతగా, గౌరవంగా పనిచేయడానికి మంచి వాతావరణం కల్పించడం, చట్టపరమైన రక్షణ కల్పించడమేనని వివరించారు. అలాగే ఈ చట్టాం సంగటిత, అసంగటిత రంగాలలో కూడా ఐసీసీలు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలోని మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురైన సందర్భాల్లో తమ తమ సమస్తలలోని ఐసీసీలో కానీ నేరుగా షీ బాక్స్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు, విద్యార్థులయితే నేరుగా షీ బాక్స్‌లో చేయవచ్చు, సఖి వన్ స్టాప్ సెంటర్ పారా లీగల్ ఎస్. ప్రశాంతి మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా అందించే సేవలు, బాధిత మహిళలకు ఇచ్చే సలహాలు, సైబర్ నేరాలపై అవగాహన, హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. అలాగే పోష్ చట్టం అమలులో ఉన్న శిక్షల వివరాలు కూడా తెలియజేశారు. పోష్ హెల్ప్‌లైన్ 15100 గురించి వివరించడంతో పాటు, మహిళలతో ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా ఉద్యోగుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, చట్టపరమైన అవగాహనను పెంచారు. అలాగే లేబర్ ఆఫీస్ ఎఎల్ఓ వెంకటేశ్వర్లు, ఎ ఎల్ ఓఅనీల్ వారి సిబ్బంది సఖి లీగల్ ప్రతినిధి ఎన్. ప్రశాంతి, సఖి అడ్మిన్ ఎస్‌కె. షహనాజ్, గ్రీన్ హౌస్ ఆగ్రో ఎల్ ఎంటి కంపెనీ జిఎం సుబ్రహ్మణ్యం, హెచ్ఆర్ సుజీతా, సంస్థ వర్కర్లు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళా ఉద్యోగుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణపై పాల్గొన్న వారిలో చైతన్యం పెరిగిందని అధికారులు తెలిపారు.

## తుఫాన్ సహాయం అందలేదని చేనేత కార్మికుల ధర్నా



**మనుబోలు నవంబర్ 6 ప్రభాతార్త :** మొంథా తుపాన్ కారణంగా చేనేత కార్మికులకు ప్రభుత్వ సహాయంగా 50 కిలోల బియ్యం నిత్యవసర సరుకులను అన్ని గ్రామాలలో సరఫరా చేస్తున్న మండలంలోని మనుబోలు చెర్లోపల్లి గ్రామాలలో ప్రభుత్వ సహాయం అందలేదని ఆగ్రామాల నేతన్నలు గురువారం మండల రెవిన్యూ కార్యాలయంలో అర్జీ సమర్పించి ధర్నా నిర్వహిం చారు .ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతు మండల ంలోని మడమనూరు ,జట్లకొండూరు, గ్రామాలలో ప్రభుత్వం అందించే సహాయాన్ని అందచేశారని మను బోలు చెర్లోపల్లి గ్రామాలలో అందలేదని అందుకు తహసిల్దారు కార్యాలయంలో వివరణ కోరగా వారు హుండ్లూమ్ డైరక్టర్ వద్ద నుండి సివిల్ సప్లయర్స్‌కి లిస్టు రాలేదని తెలిపారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి తుపాన్ సాయాన్ని అందచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో చేనేత కార్మికులు కన్నా వెంకట సుబ్బయ్య,వార్త శ్రీనివాసులు, సీత వెంకట కృష్ణయ్య, కన్నా మురళీ, చప్పరం శేషయ్య. వార్త వెంకటరమణయ్య,కల్లూరు శ్రీహరి,కన్నా వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తలారి దేవదానం తదితరులు పాల్గోన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



**కోవూరు, నవంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరు మం డలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిక్షిం చుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. వేగవంతమైన పారిశ్రామికరణ త్వరితంగా విస్తరి స్తున్న నగరాలు, పర్యావరణానికి హానికరంగా పరిగణించాయన్నారు. స్వచ్ఛమైన గాలి, పారిశుధ్యమైన జలం లభ్యతకు పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందు కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పీఎం కిషోర్, డాక్టర్ పెంచలయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళికృష్ణ, డిప్లమా ప్లేస్‌మెంట్ అధికారి టి. అనిల్‌కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటించి పొగనారును కాపాడుకోండి



**కలిగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త;** పొగాకు బోర్డు సూచనలు పాటించి పొగనారుమళ్లను కాపాడుకోవాలని కలిగిరి పొగాకు బోర్డు వేలం నిర్వా హణాధికారి రాజశేఖర్ తెలిపారు. గురు వారం పొగాకు బోర్డు అధికారులు పొగాకు పండించే గ్రామా లైనపాతనాపురం, కె. ముస్తా పురం, కె. ఎడవల్లి, అద్బురాబాదు, తదితర గ్రామా ల్లోని పొగ నారు మళ్లను సందర్శించారు. ఈ సందర్బ ంగావారు పొగనారుపెంచే రైతులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్బ ంగా వేలం నిర్వాహణాధికారి మాట్లాడుతూప్రస్తుతం ఎండ వేడిశాతం అధికంగా ఉండి నారుమళ్లకు తెలుగు లుసోకే ప్రమాదముందన్నారు. పొగనారుకు మాగుడు తెగులు సోకేప్ర మాదముందన్నారు. అందువలన రైతులు పొగనారుమళ్లలో మైలుదుత్త ద్రావణం పిచికారీ చేయడం వల్ల మాగుడు తెగులును నివారించవచ్చన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ మాట్లాడుతూ పొగాకు నారుమళ్ల పోసే రైతులు తప్పని సరిగా బోర్డు అనుమతులు తీసుకొని నారుమళ్ల సాగుచేయాలన్నారు. అనుమతులులేని నారుమళ్ల సాగుచేసినవారిపై పొగాకు బోర్డు చట్టం1975సెక్షన్ 10..ఎ(1)ప్రకారం చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో బోర్డు శిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 6, ప్రభాతవార్త :** గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హిమాన్షు శుక్లను తమ ఛాంబర్‌లో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా భేటీ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగలు ఎదుర్కొ ంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో సల్మాన్ శ్రీనివాసులు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లుదగ్ధం



**బిట్రగుంట నవంబర్ 6 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండ బిట్రగుంట హరిజనవాడ గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమైన ఇంటిని గురువారం కావలి శాసనస భ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పరిశీలి ంచారు. ఇంటి యజమాని ఉదయగిరి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ సంభవించడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, కొద్దిసేపట్లోనే మొత్తం ఇల్లు మంటల్లో చిక్కుకుంది. ఇంట్లో ఉన్న బీరువాలు, నగదు, గృహోపకరణాలు, తినుబండారాలు, దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు నీటితో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైపోయింది. ఈ సంఘటన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఎమ్మెల్యే, అధికారులు, గ్రామ పెద్దలతో కలిసి దగ్ధమైన ఇంటిని పరిశీలించి, జరిగిన నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోంటామని ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రైతులకు యూరియా పంపిణీ



**ఆత్మకూరు, నవంబరు6ప్రభాతవార్త:** మండలంలోని వెన్నవాడ గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపిఇ యూనిట్ ఇన్‌చార్జ్ ఏలూరు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ప్రతి పంటకఉ యూరియా ఇస్తామని, అలాగే యూరియా కొరత ఉందనేది అసత్యమన్నారు. జనసేనపార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి శ్రీరామ్ మాట్లాడుతూ యూరియా కార్డు ప్రకారం ప్రతి రైతుకు యూరియా అందుతుందన్నారు. వెన్నవాడ సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ గంధం మల్లిక మాట్లాడుతూ ఏ రైతు యూరియా లేదని దిగులుపడవద్దని ప్రతి రైతుకు యూరియా ఇస్తామన్నారు. యూరియా స్టాక్ అందుబాటులో ఉందన్నారు. ఈకార్యక్రమంలో వెన్నవాడ గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు, సొసైటీ డైరెక్టర్ దిసించర్ల మాధవ్ నర్సింహ, కాలే పవన్ , ఏలూరు అశోక్, చల్లగుండ్ల పెంచలయ్య, రైతులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల శాస్త్రీయ,జానపద నృత్యాలు



**కావలి, నవంబర్ 6, ప్రభాతవార్త:** డాక్టర్ డి.ఆర్ విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీలు డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో జవహర్ భారతి యం.యం.హాలు నందు పద్మ విభూషణ్ రతన్ టాటా ప్రాంగణంలో గురువారం శాస్త్రీయ, జానపద నృత్యాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు అందరిని ఆకట్టుకుని అలరించాయి. విద్యార్థులు తమ ప్రతిభతో, అభినయంతో, హావభావాలతో పోటాపోటీగా అలరించారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి,రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , ఆర్గనైజర్ జక్కుల జ్యోతిశ్రీ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్. మాల్యాద్రి, ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, బ్రహ్మయ్య, శిరీష, అమరావతి పాల్గొన్నారు.న్యాయ నిర్ణేతలుగా సూరిశెట్టి రామచంద్రయ్య, గుత్తి ఉషశ్రీ, నల్లూరు రామకృష్ణ, నల్లూరు ప్రశాంతి,

## కావలి వాసి ఆలా అవంతికి డాక్టరేట్ ప్రధానం



**కావలి, నవంబర్ 6, ప్రభాతవార్త:** కావలి, వైకుంఠపురం ప్రాంతానికి చెందిన ఆలా అవంతి కి చెన్నైలోని అన్నా యూనివర్సిటీ నుండి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో లాట్ మరియు ఫ్యూచర్ వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ అనే అంశం మీద డాక్టరేట్ పట్టా పొందారు. చెన్నై ఎస్ఎస్ఎన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ బి.పార్థిబన్ పర్యవేక్షణలో ఈ పరిశోధన చేయడం జరిగింది.ఈ పరిశోధన ద్వారా స్మార్ట్ సిటీలు, ఇండస్ట్రియల్ లాట్, వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్ లలో విశ్వసనీయ, దూర పరిధి మరియు ఎనర్జీ ఎఫిషియంట్ కమ్యూనికేషన్ సాధ్యమవుతుందని గుర్తించడం జరిగింది.ఈమె ప్రస్తుతం కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో గెస్ట్ లెక్చరర్ గా పనిచేయుచున్నారు.ఈ సందర్భంగా ఆమె భర్త దువ్వూరు అనిల్ మరియు వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## అర్జీదారుల సమస్యను గౌరవంగా పరిష్కరించాలి డి.ఎల్.డి.ఓ డి. వసుమతి



**కొడవలూరు,నవంబర్ 6 ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సత్వరమై పరిష్కారం చేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారిని డి.వసుమతి పేర్కొన్నారు. కొడవలూరు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో అర్జీలు వెంటనే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలియజేశారు . అర్జీ దారులతో వారి యొక్క సమస్యను తెలుసుకొని గౌరవంగా మాట్లాడి పరిష్కారం చేయాలని వివరించారు. అధిక శాతం రెవెన్యూ శాఖ నుంచి ఉన్నందున అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి పట్ల ఇనగనూరి అభిమానం



**వింజమూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పట్ల వింజమూరు మండల పరిషత్ అధ్యక్షులు ఇనగనూరి మోహన్‌రెడ్డికు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. బుధవారం మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావుతో కలిసి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాలను ఇన్‌చార్జి ఎంపీడీవో రామాంజనేయులకు అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సొంత నిధులతో ఎన్నో ప్రజోపయోగ సేవలతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూడా జిల్లాలో విరివిగా చేపడుతున్న గొప్ప నాయకుడిని ఆయన నిరంతరం ప్రజా సేవ పరమావధిగా భావిస్తూ రాజకీయాల్లోకి వచ్చినప్పటికి తాను ఎక్కడా కూడా గతంలో తాను చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిలుపుదల చేయకుండానే నిర్విరామంగా కొనసాగిస్తున్న అలాంటి దానగుణం కలిగిన మానవత్వం మూర్తిభవించిన గొప్ప వ్యక్తి వేమిరెడ్డి అని కొనియాడారు. అలాంటి నేత మనకు దొరకడం ఈ జిల్లా ప్రజల అదృష్టం అని భావించారు. ఆయన గౌరవార్థం వింజమూరు మండలంలోని గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు మండల స్థాయి కార్యాలయాలలో ఆయన చిత్రపటం పెట్టేందుకు మండల సమావేశంలో తీర్మానించడం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈ చిత్రపటాలను ఇన్‌చార్జి ఎంపీడీవోకు అందజేసి ప్రతి వలయం పంచాయతీ కార్యాలయం మండల కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ మల్లిఖార్జున తదితరులు ఉన్నారు.

## రుణాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలి



**కోవూరు,నవంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం కోవూరు , కొడవలూరు, విడవలూరు అల్లూరు మండలాలకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ మణిశంకర్ మాట్లాడుతూ బ్యాంకర్లు ముద్ర రుణాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని వాటిని సకాలంలో లబ్దిదారులకు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించి సెల్ హెల్ప్ గ్రూపులకు సంబంధించి రుణాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి వారి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ప్రతి బ్యాంక్ వారికి ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత బ్యాంక్ మేనేజర్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలపై కూడా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో పారిశ్రామికరణంగా ముందుకు వెళ్తున్న నేపథ్యంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన రుణాలను కూడా సకాలంలో అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం పి. బాబు, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, రవి శంకర్, కాశయ్యలు పలు సూచనలు చేశారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు,నవంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మంది రంలో కార్తీక మాసంలో వచ్చే గురువారం సందర్భంగా ప్రాత కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చ కులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా దాసరిరాజు హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## చెట్లు పెంపకం,పరిశుభ్రతపై అవగాహన ప్రిన్సిపాల్ దీన్ దయాల్



**విడవలూరు,నవంబర్ 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మన్మధరావుపేట గ్రామంలో ప్రభుత్వ జూని యర్ కళాశాల విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ప్రిన్సిపల్ బీ.డీ దిన్ దయాల్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులు ఈ గ్రామంలో రోడ్లను శుభ్రం చేయటం ,చెట్లను నాటడం ప్రజలకు వివిధ వ్యాధుల పైన అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. అలాగే విద్యార్థులు ఎంతో క్రమ శిక్షణ తోవారం రోజులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విడవలూరు ప్రభుత్వ వైద్యాధికారి హరికృష్ణ మాట్లాడుతూ స్పెషల్ క్యాంపు మన్మధ రావుపేటలో నిర్వహించడం చాలా సంతోషకరమని విద్యార్థులు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయ డం ద్వారా వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందుతుందని సమాజ సేవ చేయడం అనేది దేశానికి సేవ చేయడం లాంటిదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ ఐ.సునీల్ కుమార్, అధ్యాపకులు సతీష్, సురేష్, కోటేశ్వ రరావు,బంగారు వెంకట్ వినీత్, వెంకటేశ్వర్లు,సాంబశివరావు,చరణ్ గౌడ్ వెంకటేశ్వ రమ్మ నాగవర్ధిని, తిరుమల భాను సుబ్బరత్తమ్మ, కృష్ణుడు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా స్వదేశీ వస్తువు.. బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమం



**వింజమూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** వింజమూరులోని స్థానిక బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన బీజేపీ నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంబటి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరేలా, కార్యక్రమాలను నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీపారెడ్డి వంశీధర్‌రెడ్డి సూచనల మేరకు మండల ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సమావేశంనకు మండల ఇన్‌చార్జి మారెళ్ళ బ్రహ్మారెడ్డి హాజరై మాట్లాడుతూ ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో ప్రతి ఇంటా స్వదేశీ వస్తువులే ఉండాలని, మన వస్తువులను మనమే అమ్ముకోవాలని సంకల్పంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారన్నారు. మన దేశంలో తయారయ్యే ప్రతి వస్తువులను ప్రోత్సహించాలని, తద్వారా అంతర్జాతీయ మార్కెట్‌తో పోటీ పడగలమని అన్నారు. మండలంలో ప్రతి ఇంటికి స్వదేశీ వస్తువుల వాడకం గురించి తెలియజేసి ప్రతి ఇంటికి స్వదేశీ స్టిక్కర్ అతికించి వారి చేత స్వదేశీ వస్తువు వాడతామని ప్రమాణం చేయిస్తామన్నారు. దీని ద్వారా మన రాష్ట్ర దేశ ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుందన్నారు. అనంతరం పట్టణంలోని పలు ఇండ్లులోని వారికి స్వదేశీ వస్తువుల ఉపయోగం గురించి వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మద్దూరి నాగేశ్వరరావు, మల్లంకొండారెడ్డి, దాసరి ప్రసాద్, రాంచంద్ర, మాదినేని నాగేశ్వరరావు, గని రమణయ్య, నాగేంద్ర, వెంకట్ పతి, డి.నారాయణరెడ్డి, మండల, గ్రామ స్థాయి బీజేపీ కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు.

## చెత్త దిబ్బల తొలగింపు



**వింజమూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** వింజమూరులోని పాతూరు నందు గల ఆనంద లహరి పాఠశాల రహదారి మార్గంలో పేరుకు పోయిన చెత్త దిబ్బలపై.. పట్టించుకోని పంచాయతీ పాలకులు.. చిన్నారులకు అనారోగ్యాలు శీర్షికతో కథనం ప్రచురితం కాగా పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రహదారిలో ఉన్న చెత్తను అక్కడి నుండి తొలగించి పరిశుభ్రతను ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి విద్యార్థులకు కొంత మేర సౌకర్యం కాగా పూర్తి స్థాయిలో ఆ మార్గాన్ని పరిశుభ్రం చేసినట్లయితే విద్యార్థుల ఆరోగ్యానికి అలాగే పరిసర నివాసులకు ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందని పలువురు భావిస్తున్నారు. పట్టణంలోని అపరిశుభ్రత ప్రాంతాలను పరిశీలించి వెంటనే చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి కే.రామారావు పేర్కొన్నారు.

## అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు రైతులకు అండగా ఉంటా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**మనుబోలు నవంబర్ 6 ప్రభాతవార్త :** ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను వారి సొంత వాళ్ళకు దారాదత్తం చేస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోందూరు సత్రంలో ఉపసర్పంచ్ ఆవుల తులసీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగన్ మోహన్‌రెడ్డి ఎంతో కష్టపడి తీసుకొచ్చిన 17 మెడికల్ కళాశాలలను ప్రవేటి కరణ చేస్తున్నారన్నారు. దీని వల్ల పేదలకు వైద్యం మరియు వైద్య విద్య దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని విరమించుకోవాలని హెచ్చరించారు. పేద ప్రజలు రైతుల పక్షాన తాము తమ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్యాయమని సహించబోమని రాష్ట్రంలో ఎప్పుడు అండగా ఉంటుందని అన్యాయమని సహించబోమని రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా కూటమి ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం రోడ్డు ఎక్కుతున్నారని అన్నారు. అడ్డదారుల్లో ప్రవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. పోరాటం చేసైనా సరే రైతులకు యూరియా అందించే బాద్యత నాది అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వజ్రమ్మ,వైసిపి నాయకులు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, మల్లెమాల సాయి మోహన్‌రెడ్డి, ఆవుల తులసీరామ్‌యాదవ్, ఆవుల జగదీష్‌యాదవ్, ఆవుల రమేష్ యాదవ్, గుమ్మడి వెంకటసుబ్బయ్యయాదవ్, గుంజి రమేష్, చలగల దయాకర్, పార్దు, ఉగ్గుముడి శశికు మారెడ్డి, ఆవుల వెంకటరమణయ్యయాదవ్, బందెల వేణుగోపాల్, ఏడుకొండలు, సురేష్,మణి, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌తో కలిసి సుబ్బానాయుడు చిత్రపటానికి నివాళులర్పించిన వేమిరెడ్డి దంపతులు



**దగదర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త** ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్ మెంట్ చైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. గురువారం దగదర్తికి చేరుకున్న ఆయనకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్వాగతం పలికారు. దివంగత మాలేపాటి సుబ్బా నాయుడు కుటుంబసభ్యులను పరామర్శించారు. సుబ్బానాయుడు సేవలను స్మ రించుకుంటూ ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మా లేపాటి కుటుంబంతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షు లు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లతో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నారాయణలో నర్సింగ్ విద్యార్థుల జాతీయ సదస్సు ప్రారంభం



**నెల్లూరు, నవంబర్ 6, ప్రభాతవార్త – వైద్యం** నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నావిగేటింగ్ ఆఫ్ నర్సింగ్ ఇన్నోవేషన్స్, ఛాలెంజెస్ అండ్ ఫ్యూచర్ డైరెక్షన్స్ అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి నర్సింగ్ సదస్సు విద్యార్థినుల ప్రార్ధనా గీతం, సాంస్కృతిక నృత్య ప్రదర్శన అనంతరం జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణ వైద్య విద్యాసంస్థల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనజకుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నర్సింగ్ సదస్సులో దేశ నలుమూలల నుంచి అనేక మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరుగుతుందని, ఈ సదస్సును ఇక్కడ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, వైద్య రంగంలో నర్సింగ్ సేవలు ఎంతో కీలకమని, 75 శాతం నర్సింగ్ సేవల ద్వారా పేషెంట్లకు నయం కావడం జరుగుతుందని, ముఖ్యంగా ఈ సదస్సులో నర్సింగ్ విద్యావ్యవస్థలో వస్తున్న నూతన విధానాలు, సవాళ్లను ఎలా అధిగమించాలి, పేషంట్లతో మెలగడంలోని నైపుణ్యం గురించి చర్చించడం జరుగుతుందని, ఇందువలన భవిష్యత్తులో నూతన విధానాలను అవలంభించడం ద్వారా పేషెంట్ త్వరగా కోలుకొని ఇంటికి వెళ్లేందుకు సహాయపడుతుందని తెలిపారు. సుమారు 800 మందికి పైగా విద్యార్థినులు, వక్తలు పాల్గొంటున్నారని, ఈ సందర్భంగా వారందరిని ఆయన అభినందించారు. అనంతరం నారాయణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వనజకుమారి మాట్లాడుతూ ఈ సదస్సు 6, 7వ తేదీలలో రెండు రోజుల పాటు జరుగుతుందని, రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల నుంచి అనేక మంది వక్తలు విచ్చేసి ప్రసంగించడం జరుగుతుందని, వైద్య రంగంలో వస్తున్న అధునాతన సాంకేతికతకు అనుగుణంగా నర్సింగ్ సేవలను ఎలా పెంపొందించుకోవాలి, పేషంట్లకు మెరుగైన నర్సింగ్ సేవలు అందించేందుకు ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందని, ఈ సైంటిఫిక్ సెషన్స్ ద్వారా నూతన విధానాలను నేర్చుకోవడం, వాటిని ఏ విధంగా అవలంబించాలి అనేఅంశాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. 2040కి అందరికి ఆ రోగ్యం అనే నినాదానికి ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎ న్ఎంసీ రిజిస్ట్రార్ సుశీలకి, అబ్జర్వర్ సత్యాభాయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుల ప్రొ వి.ప్రతిమ, ప్రొ టి.ఉషాకిరణ్, ప్రొ టి.తేజోవతి, నారాయణ వైద్య విద్యా సంస్థల ఆపరేషన్స్ హెడ్ డి.రామారావు, నారాయణ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వకుమార్, నారాయణ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్, అకడమిక్ డీన్ డాక్టర్ ఎన్.శివకుమార్, నారాయణ ఫార్మశి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, నారాయణ ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకర్, నారాయణ హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి, నర్సింగ్ సిబ్బంది, రాష్ట్రంలోని వివిధ నర్సింగ్ కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమీప్టి సహకారంతో జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి కృషి



**నెల్లూరు,నవంబరు6 ప్రభాతవార్త-విద్య** సమీప్టి సహకారంతో జిల్లాలో క్రీడరంగ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని జిల్లా క్రీడాధికారి ఎం.పాండురంగారావు తెలిపారు. జిల్లా నూతన క్రీడాశాఖ అధికారిగా బాధ్యలు స్వీకరించిన అనంతరం గురువారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలోని డిఎస్‌డిఓ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పాండురంగారావు మాట్లాడుతు జిల్లాలో కోచ్‌గా 12 సంవత్సరాలకుపైగా విధులు నిర్వహించిన అనుభవం తనకు ఉందని ప్రస్తుతం 2023 నుండి ఏసీసుబ్బారెడ్డి స్టేడియంలో సీనియర్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా క్రీడాధికారిగా బాధ్యతలు స్వీకరించటం జరిగిందని, అయినా కోచ్‌కూడా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వటం కొనసాగుతుందని స్పష్టంచేశారు. జిల్లాలోని పెండిగ్ ప్రాజెక్టులను సత్వరం పూర్తిచేసి వాడుకలోకి తీసుకువచ్చేందుకు ఇప్పటికే ప్రతిపాధనలు రాష్ట్ర కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. మెగళ్లపాలెం స్పోర్ట్స్ కాంప్లెక్స్ త్వరితగతిన పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆమంచర్లలోని ఇండోర్ స్టేడియంను త్వరలోనే వాడుకలోకి తీసుకురావటం జరుగుతుందన్నారు. రాష్ట్ర మంత్రులు, పొంగూరు నారాయణ, ఆనం రామనారా యణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాలు క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపించటం హర్షనీయమని కొనియాడారు. స్టేడియంలోని అసో సియేషన్స్ వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తమను సంప్రదించాలని కోరారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి క్రీడాసాంఘాల నిర్వాహకులు, క్రీడాకారులు, ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానశిబిరాల నిర్వహణ అభినందనీయం



**నెల్లూరు,నవంబరు6 ప్రభాతవార్త-విద్య** రక్తదానశిబిరాల వంటి సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీ యమని డెల్టా హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ వైద్యులు పోకల రవి పేర్కొన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ ఝాన్సీలక్ష్మీభాయి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నగరంలోని స్థానిక ధనలక్ష్మీపురం శ్రీచైతన్య రెసిడెన్షియల్ పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్‌కట్‌చేసి రక్తదానశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వైద్యులు పోకల రవి మాట్లాడుతు అన్నీ దానాల్లోకెల్లా రక్తదానం ఎంతో అమూల్యమైందని, రక్తదానం చేయటం అంటే ఆపదలో ఉన్న మరో ముగ్గురికి ప్రాణదానం చేయటమేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేయ్యాలని సూచించారు. అలాగే అందరూ రక్తదానంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం కొండారెడ్డి, కళాశాలల ఏజీఎం శ్రీరాంలు మాట్లాడుతు తమ విద్యాసంస్థల చైర్ పర్సన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు రక్తదానశిబిరాన్ని నోవా బ్లడ్‌బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించటం జరిగిందన్నారు. ఈ శిబిరంలో జిల్లాలోని తమ విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు , సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేసిన అందరికి వారు ధన్యవాదాలు తెలిపారు. తొలుత కేక్‌ను కట్‌చేసి లక్ష్మీబాయికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఐ .వినయ్‌కుమార్, శ్రీనివాసులు, అన్నీ శాఖల ప్రిన్సిపాల్స్,అ ద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్19 ఖోఖో పోటీలకు ఎంఎస్ఎం

### పాఠశాల విద్యార్థుల ఎంపిక



**నెల్లూరు,నవంబరు6 ప్రభాతవార్త-విద్య** 8 నుండి రాష్ట్రంలోని విజయనగరంలో నిర్వహించే 69వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్‌షిప్‌లో పాల్గొనే క్రీడాకారుల్లో నగరంలోని స్థానిక ఏసీనగర్‌లోని ఎంఎస్ఎం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఎస్.రిషిత, నందిని, లాస్య, పురుషుల విభాగంలో సిద్దు, చంద్ర వరుణ్‌లు ఎంకైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు మురళీ కృష్ణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా జట్టుకువీరు ఎంకై యేందుకు కృషిచేసిన కోచ్‌లు పి.అజయ్‌కుమార్, ఎస్‌కే.రేష్మాలను ఆయన అభినందించారు. రానున్న పోటీల్లో కూడా విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## పేదరిక నిర్మూలనకు మరింత కృషి



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 6, ప్రభాతవార్త** పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పీ4 విధానాన్ని నెల్లూరు డివిజన్‌లో ఆర్డీఓ ఎన్ఎస్ అనూష ఛాలెంజ్‌గా తీసుకొని ముందుకు నడిపి స్తున్నారు. డివిజన్ లో బంగారు కుటుంబాల కోసం నిరంతరం అన్వేషణ సాగిస్తున్నారు. పేదరిక నిర్మూలనకు తన వంతు కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ప్రణాళికలు రచిస్తున్నారు. గురువారం నెల్లూరులోని ఫత్తేఖాన్‌పేట ప్రాంతంలో అనేక బంగారు కుటుంబాలతో సంభాషించారు. మొత్తం పది కుటుంబాల వారితో ఆమె చర్చించి వారి అవసరాలను అర్ధం చేసుకున్నారు. పీ 4 కార్యక్రమం ద్వారా అణగారిన వర్గాలను అన్ని విధాల అభివృద్ది పరిచేందుకు మార్గదర్శులు ఆశాజనకంగా ఉండేలా ఎలాంటి చర్యలు చేపట్టవచ్చో వారితో చర్చించారు. ఏదీ ఏమైనా తన డివిజన్లో పేదరిక నిర్మూలనకు ఆర్డీవో ఎన్ఎస్ అనూష శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## తొలి దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

**- గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌పై అవగాహనకు మెడికవర్ హాస్పిటల్స్ పిలుపు**



**నెల్లూరు, నవంబర్ 6, ప్రభాతవార్త -వైద్యం** నవంబర్ నెలను ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అవగాహన నెలగా జరుపుకుంటూ, మెడికవర్ హాస్పిటల్స్ భారతదేశ ప్రజల్లో ఈ వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుత జీవనశైలిలో మార్పులు, ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఆహారాల అధిక వినియోగం, మసాలా పదార్థాల వాడకం, పొగ తాగడం, మద్యపానం వంటి కారణాలతో గ్యాస్ట్రిక్ క్యాన్సర్ కేసులు ఆందోళకరంగా పెరుగుతున్నా యి. తాజా భారతీయ గణాంకాల ప్రకారం గ్యాస్ట్రిక్, క్యాన్సర్ దేశంలో అత్యంత సాధారణమైన ఐదు క్యాన్సర్లలో ఒకటి. ముఖ్యంగా దక్షిణ ఈశాన్య భారతదేశ ప్రాంతాల్లో ఈ వ్యాధి అధికంగా కనిపిస్తోంది. ప్రారంభ దశలో లక్షణాలు సాధారణంగా గుర్తించకలేకపోవడం వలన ఎక్కువ మంది రోగులు చివరి దశల్లో మాత్రమే వైద్యుడిని సంప్ర దిసున్నారు. అజీర్ణం, కడుపు ఉబ్బరం, భోజనం చేసిన తర్వాత నిండిన భావన, నిస్సత్తువ, వాంతులు, రక్తస్రావం లేదా ఆకలి తగ్గడం వంటి లక్షణాలు నిర్లక్ష్యం చేయరానివి. మెడికవర్ హాస్పిటల్స్‌లో మా ప్రధాన లక్ష్యం– ఆలస్య దశ నిర్ధారణను తగ్గించి, ముందస్తు గుర్తింపుతో చికిత్స ఫలితాలను మెరుగుపరచడం అని మెడికవర్ హాస్పి టల్స్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజి స్ట్,జీఐ అంకాలజిస్ట్ డాక్టర్ జి.రంగారా మన్ తెలిపారు. ప్రత్యేకంగా 40 సంవత్సరాల వయస్సు దాటిన వారు లేదా కుటుంబ చరిత్ర ఉన్న వారు ఎండోస్కో పిక్ స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా వ్యాధిని తొలి దశలో గుర్తించి సమర్ధవంతంగా చికిత్స పొందవచ్చు అని ఆయన పేర్కొన్నారు.

మెడికవర్ హాస్పిటల్స్‌లో అధునా తన ఎండో స్కోపిక్ సాంకేతికత, నిపుణులైన అంకాలజిస్టుల బృందం, బహుళ శాస్త్ర విభాగాల సమన్వయంతో గ్యాస్ట్రిక్ క్యాన్సర్ నిర్ధారణ, శస్త్ర చికిత్స, కీమో థెరపి,రే డియేషన్‌చికిత్సలు సమర్థవంతంగా నిర్వహించబ డతాయి. ఆసుపత్రి ప్రజల్లో ఆరోగ్యవంత మైన ఆహారపు అలవాట్లు, పొగాకు వినియోగం నివారణ, క్రమపద్ధతిలో ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతోంది. గ్యాస్ట్రిక్ క్యాన్స ర్‌ను ముందుగానే గుర్తించడం అంటే కేవలం వ్యాధిని చికిత్స చేయడంకాదు. మన ప్రాణాలను మన భవిష్యత్తును కాపాడడం.

## ఆక్రమణలు తొలగించకుండా నిర్మాణాలా..?

**చోద్యం చూస్తున్న అధికారులు**




**కోవూరు, నవంబం6ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన కాలువ అయిన పీటర్‌సన్ కాలువకు దాదాపు దశాబ్దాల తర్వాత మోక్షం కలిగింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ కాలువను వెడల్పు చేసి రూ. 50 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేశారు. ఈ మేరకు బుధవారం పనులు కూడా ప్రారంభం అయ్యాయి. వాస్తవంగా ఈ పీటర్‌సన్ కాలువ దశాబ్దాల కాలం కిందటే రెండు వైపులా ఆక్రమణకు గురైంది. ఫలితంగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఈ కాలువలో నీరు ప్రవహించకుండా ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రూ. 50 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నా.. రెండు వైపులా ఉన్న ఆక్రమణలు తొలగించకుండా నిర్మాణాలు చేపట్టడం పట్ల ప్రజల్లో పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆక్రమణలు తొలగించకుండా బ్రిడ్జి నిర్మాణం చేపడితే రానున్న రోజుల్లో రోడ్డు వెడల్పు చేసే పరిస్థితి వస్తే అప్పుడు ఏం చేస్తారనే ప్రశ్నలు ప్రజలనుంచి ఉత్పన్నం అవుతున్నాయి. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రూ.50 లక్షలు మంజూరు చేసినా ఆక్రమణలు తొలగించకుండా బ్రిడ్జి నిర్మాణం చేపడితే పరిస్థితి ఏమిటని ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించి పీటర్‌సన్ కాలువలో ఉన్న ఆక్రమణలు తొలగించి నిర్మాణాలు చేపడితే రానున్న రోజుల్లో కోవూరు ప్రజలకు ఈకాలువ భారీవర్షాలు కురిసే సమయంలో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. దీనిపై ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు వివరణ కోరగా ప్రస్తుతంరోడ్డు 10 అడుగులు మాత్రమే ఉందని, ప్రస్తు తం చేపట్టే బ్రిడ్జి 54 అడుగులు ఉంటుందని, అవసరమైన మేర వరకు ఆక్రమణలకు తొలగిస్తామని చెప్పారు.

## నేడు గ్రీవెన్స్ డే కార్యక్రమం



**కోవూరు, నవంబం6ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శుక్రవారం కోవూరు మండలం వేగూరు గ్రామంలో ఉన్న వీపీఆర్ అతిథి గృహం నందు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌డే కార్యక్రమం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఈ గ్రీవెన్స్‌డే కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు వచ్చి వారి సమస్యలను అర్జీ రూపంలో సమర్పించాలన్నారు. అదేవిధంగా 4 గంట లనుంచి 5 గంటల వరకు నియోజకవర్గస్థాయి పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న నేతలు తప్పక హాజరై విజయవంతం చేయాలన్నారు.

## రోడ్డు ఆక్రమణలను తొలగించిన కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 6,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు స్థానిక 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలోనే రోడ్డు ఆక్రమణలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ, కార్పొరేషన్ స్థలాలను, రోడ్లు, డ్రైను కాలువలను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని స్పష్టం చేశారు. రోడ్డు మార్జిన్ దాటిన మెట్లు, ర్యాంపులు తదితర నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

## కార్పొరేటు స్కూల్స్‌కన్నా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహాలు మిన్న

### జిల్లా అధికారిణి కె.శోభారాణి



**బుచ్చి నవంబర్ 6 ప్రభాతవార్త** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కార్పోరేటు స్కూల్స్‌కన్నా మిన్నగా ఉన్నాయని సాంఘిక సంక్షేమ వసతి గృహాల సంక్షేమాధికారిణి కె.శోభారాణి పేర్కున్నారు. గురువారం ఉద యం బుచ్చిరెడ్డిపాళెం ఎస్‌సి బాలుర హాస్టల్‌ని ఆమె ఆకస్మికంగాతనిఖీచేశారు. హాస్టల్ పరిసరాలు పరిశీలించారు.అలాగే రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు. టిఫిన్ రోజు ఇలాగే ఉంటుందా అని ప్రశ్నిం చగా చాలా బాగుంటుందని సమాధానం ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం లో మూడు ఎస్‌సి హాస్టల్స్ ఉన్నాయని గతంలో బాలుర హాస్టల్ దయనీయంగా ఉండేదని ప్రస్తుతం ఈహాస్టల్ హైజనిక్‌గా ఉందని ప్రశంసించారు. వార్డన్ నాగరాజును అభినందించారు. బాలికల హాస్టల్స్ కూడా హైజనిక్‌గా ఉన్నాయని ఆమె ప్రశంసించారు. ఇటీవల హాస్టల్స్‌అన్ని మరమ్మత్తులు చేయించడం జరిగిందని హాస్టల్స్ అని ఎంతో అహ్లాదకరంగా ఉన్నాయని అన్నారు. జిల్లాలో ఉన్న ఎస్‌సి హాస్టల్స్‌లో విద్యార్థులపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆమె తెలిపారు. త్వరలో ప్రత్యేకంగా ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హాస్టల్ విద్యా ర్థులకు క్రమం తప్ప కుండా వైద్యపరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని బాలుర హాస్టల్ చూస్తుంటే చాలా ముచ్చటేస్తుందని, విద్యార్థులు ప్రార్దన చేయడం,క్రమశిక్షణ గా స్కూల్‌కి వెళ్లడం చాలా సంతోషంగా ఉందని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట సంక్షేమాధికారి నాగరాజు,సిబ్బంది ఉన్నారు.



## ఇన్‌ఛార్జి డీఎస్వోగా మెప్మా పీడీ లీలారాణి బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 6, ప్రభాతవార్త :** ఇన్‌ఛార్జీ డీఎస్వోగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలారాణిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి (డీఎస్వో)గా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ విజయ్ కుమార్ జిల్లా రెవెన్యూ అధికారిగా నియమితులైన విషయం విధితమే. రెగ్యులర్ డీఎస్వోని నియమించకపోవడంతో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ లీలారాణిని ఇన్చార్జి డీఎస్‌వోగా నియమించారు. ఈ మేరకు గురువారం ఆమె పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో బాధ్యతలను, స్వీకరించారు.

## ఆదివారం శివపార్వతుల కల్యాణం



**కలిగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త;** కలిగిరి మండలం శిద్దనకొండూరు కొండపై కొలువు తీరిన శ్రీ శిద్దేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిసున్నా రు. ఈక్రమంలో ప్రతిరోజూ స్వామివారికి అబిషేకాలు,ప్రత్యేక పూజలు స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాలు దిగ్విజయంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే 9వ తేదీ ఆది వారం శ్రీ శివపార్వతుల కల్యాణం జరుప నిర్ణయించినట్లు ఆలయ దర్మకర్త రూపిశెట్టి రాము ఓ ప్రకటనలో తెలిపారు. 9వతేదీ ఉదయం 10గంటలనుండి 12గంటల వరకూ విశేష పూజలు , స్వామివారి కల్యాణం కనుల విందుగానిర్వహించడం జరుగుతుందని రాము తెలిపారు. అనంతరం బక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సహకారంతో స్వామి వారి గ్రాముత్సోహం జరుగుతుందన్నారు. కార్తీమా సోత్సవం సంద ర్భంగా జరిగే ఈకార్యమానికి ప్రజలు, బక్తులు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరి



**కావలి, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ కావలి రెండవ పట్టణ అధ్యక్షులు లక్కరాజు భాస్కర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రవాస్ యోజన కార్యక్రమం స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయం నందు గురువారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ పట్టణ ప్రవాసుగా విచ్చేసి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సూచనల మేర పట్టణంలో ప్రతి వార్డు నందు బిజెపి జెండా ఏర్పాటు చేయాలని ,చేరువ కార్యక్రమంలో భాగమైన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజలలోకి తీసుకువెళ్లాలని జనతా వారధిలో ప్రతి సోమవారము జరుగు స్పందన కార్యక్రమం లో పాల్గొని ప్రజల సమస్యలను ప్రభు త్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లే విషయాల గురించి ,మంకీ బాత్ గురించి ఊరించడం జరిగింది. ఆత్మనిర్బర్ అభయాన్ ద్వారా ఇంటింటా స్వదేశీ అమలు చేయా లని తదితర విషయాలపై వివరించడం జరిగింది. స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం ది. అనంతరం స్థానిక ప్రజల ద్వారా పట్టణంలోని వైకుంఠపురం వద్ద ఉన్న అన్నపుగుంట వరద సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు,బిజెపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆప్కాస్ డ్రైవర్ల విధులలో క్రమశిక్షణను పాటించాలని

**- విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే ఉద్యోగం తొలగిస్తాము కమిషనర్**





**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆప్కాస్ విధానంలో డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్న వారు అత్యంత క్రమశిక్షణను పాటించాలని, విధుల నిర్వహ ణలో నిర్లక్ష్యం కనబరిస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని కమిషనర్ వై.ఓ నందన్ హెచ్చరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభా గం ఆధ్వర్యంలో డ్రైవర్లతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మా ట్లాడుతూ నగరపాలక సంస్థ లో చెత్త సేకరణ వాహనాలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల డ్రైవర్లతో పాటు కార్యాలయ వివిధ విభాగాల అధికా రులకు డ్రైవర్లుగా వ్యవహరిస్తున్న సిబ్బంది హాజరును క్రమం తప్ప కుండా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయానికి విధులలో చురుకుగా పా ల్గొని కేటాయించిన విధులలో నిబద్ధత పాటించాలని సూచించారు. దీర్ఘకాలిక గైర్హాజరు ఉన్నవారు, విధుల్లో నిర్లక్ష్యంగా వహిస్తున్న వారిని గుర్తించి తప్పనిసరిగా ఉద్యోగాల నుంచి తొలగించి వేస్తామని కమిషనర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ రహంతు జానీ, డి.ఈ రఘురామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఘాట్ ప్రాంతం పారిశుద్ధ్య పర్యవేక్షణలో హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 6,ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ పరిధిలోని గణేష్‌ఘాట్ ప్రాంతంలో కార్తీక మహ దీపోత్సవం కార్యక్రమ ములో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా నిర్వహించామని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి తెలిపారు. గణేష్ ఘా ట్ ప్రాంగణంలో గురువారం నిర్వహిస్తున్న సత్యనారాయణ స్వామి వ్రతానికి సంబంధించి పారిశుధ్య నిర్వహణలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగ కుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ వెల్లడించారు.

## నేడు ఎస్‌జిఎఫ్ అండర్14,17 కబడ్డీ జట్ల ఎంపికలు

**నెల్లూరు,నవంబరు6 ప్రభాతవార్త-విద్య** నేడు నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి తమ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 17 సంవత్సరాల బాలబాలికల క్రికెట్, అండర్ 14,17 బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపికలను నిర్వహించటం జరుగుతుందని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు బివి.రమణయ్య, ఎం.దేవికలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు సమయానుగునంగా ఎంఎం కల్లో పాల్గొనాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9490320435కు కాల్ చేయ్యాలన్నారు.

## ట్రంప్ సుంకాలు,భారత్ పై ప్రభావం



**కావలి, నవంబర్ 6, ప్రభాతవార్త:** కావలి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యు.టీ.ఎఫ్) ప్రాంతీయ కార్యాలయం నందు యు.టీ.ఎఫ్. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ట్రంప్ సుం కాలు,భారతదేశంపై ప్రభావం అనే అంశం మీద యు.టీ.ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.పరందామయ్య చాలా చక్క గా విశ్లేషణ పూర్వకముగా వివరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో యు.టీ.ఎఫ్ స్టడీసర్కిల్ సమావేశానికి జిల్లా కార్యదర్శి బెల్లంమాధవరావు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యూ. టీ.ఎఫ్. కుటుంబ సంక్షేమ సంఘం కన్వీనర్ కె.నాగిరెడ్డి ప్రత్యేక అతిధిగా విచ్చేశారు. కావలి ప్రాంతీయంలోని అన్నీ మండల శాఖల ఆఫీసు బేరర్స్, జిల్లా కౌన్సిలర్స్,సీనియర్ యూ.టీ.ఎఫ్ నాయకులు, కార్యకర్తలు మరియు యూ.టీ.ఎఫ్ అనుబంధ సంఘము జన విజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన ఏసీబీ సోదాలు

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 6, ప్రభాత వార్త:** నగరంలోని స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెండో రోజైన గురువారం కూడా ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగాయి. ఈ సోదాల్లో రూ.62 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రామకృష్ణుడు తెలిపారు. సోదాల్లో భాగంగా కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఇటీవల జరిగిన పలు రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు, అందులో జరిగిన తప్పిదాలను గుర్తించినట్లు సమాచారం. హోదాలో వెల్లడైన వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేయునన్నట్లు డిఎస్పీ తెలిపారు. గురువారం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి.

## మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతిపై విచారణ



**సైదాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త** మండల పరిధిలోని రామసాగరం పంచాయతీకి సంబంధించి 2016, 2017 సంవత్సరంలో ఆ గ్రామంలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందని, దీంతో సుమారు రూ.35లక్షల మేర బిల్లులు కట్టకముందే కాజేశారని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి కేంద్ర జలశక్తి మండలికి ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపడుతున్నామని విచారణ అధికారి రామకృష్ణ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మరుగుదొడ్లకు సంబంధించి పలు రికార్డులను ఆయన బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసాగరం గ్రామానికి వెళ్లి స్వయంగా లబ్దిదారులను సంప్రదించి క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ విచారణ బృందం నాగరాజు, మునిమనోజ్, సిబ్బంది శ్రీకాంత్, శ్రీను, హరిప్రియ, వంశీ, అంజలి ఉన్నారు.